తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
మంగళవారం 05 నవంబర్ 2024
పేజీలు-18

## తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయింది

హైదరాబాద్



ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ విమర్శించారు. అమెరికాకు చెందిన ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ ఎన్నారై నేతలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారయిందన్నారు. చాలా తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దక్షిణాదికి అన్యాయం అంటూ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. హామీల అమలులో మీడియా ప్రచారం తప్ప ప్రజలకు చేసిందైతే ఏమీ లేదన్నారు. తెలంగాణలో మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ - మిగతా 2లో

# ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్

- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన
- పేదవారు, బహు పేదవారి కేటగిరీ కింద తొలుత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- త్వరలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని వెల్లడి
- రెండో విడతలో రేషన్ కార్డు ఉంటేనే ఇళ్లు ఇస్తామని స్పష్టీకరణ



2

## మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తాం



- సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది

హైదరాబాద్

తెలంగాణలోని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి - మిగతా 3లో

# తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల

- నోటిఫికేషన్‌ను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష

హైదరాబాద్

తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యా శాఖ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో తెలిపింది. అందులో - మిగతా 2లో

# హైదరాబాద్‌కు రాహుల్



**హైదరాబాద్ :** రెండు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయ్. ప్రతి నిమిషం విలువైనది ఈ సమయంలో.. కానీ తెలంగాణ ప్రజలకు తానెప్పుడూ అండగా ఉంటానని, అవసరమైన సమయంలో పిలిస్తే వస్తానంటూ ఇచ్చిన హామీ మేరకు మా నేత రాహుల్ గాంధీ వస్తున్నారు. అది మా నేత నైజం అంటూ తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ పర్యటన నిమిత్తం రాహుల్ గాంధీ రేపు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన ఎన్నో దశాబ్దాల తర్వాత జరుగుతున్న నేపథ్యంలో రాహుల్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే రాహుల్ పర్యటన సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు బిజీబిజీ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అధ్యర్యంలో రాహుల్ కు స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయిఈ సంధర్భంగా రాహుల్ పర్యటన గురించి మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ప్రచారం లో బిజీ షెడ్యూల్ ఉన్నా కూడా.. తెలంగాణ కు రాహుల్ గాంధీ వస్తున్నారన్నారు. కుల గణనకు అత్యంత ప్రాధాన్యం ఉన్నందున తమ నేత, హైదరాబాద్ పర్యటనకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 5వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ కు చేరుకుంటారని, బిజీ షెడ్యూల్ ఉన్నందున రాహుల్ గంట సేపు మాత్రమే ఉంటారని తెలిపారు. కుల గణన లో ఎలాంటి అంశాలు ఉండాలో సూచించడం కోసం ఈ పర్యటన దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత గా కాంగ్రెస్ పార్టీ స్వీకరించిందన్నారు. భారత్ జోడో యాత్ర లో కుల గణన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగాలన్నది రాహుల్ గాంధీ ఆలోచనగా మహేష్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కుల గణన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నది పార్టీ అభిమతమని, అందుకే తెలంగాణలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ గణనలో అనేక ప్రశ్నలు పొందుపరచడం జరుగుతోందని, ఇంకా ఎలాంటి అంశాలు ఉంటే సమగ్రంగా మరింత లోతుగా సర్వే తీరు ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని మహేష్ అభిప్రాయ పడ్డారు. ఇలాంటి చారిత్రాత్మక ప్రాధాన్యత గా ఉన్న గణనకు అన్ని వర్గాలు సహకరించాలని తెలంగాణ పీసీసీ చీఫ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు చాలా పట్టుదలతో రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, తెలంగాణలో జరిగే కులగణన దేశానికి ఆదర్శంగా ఉంటుందన్నారు. రాహుల్ పర్యటనను కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మహేష్ గౌడ్ కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్

**ఖమ్మం**

ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించా మని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలన్నారు. అప్పుడే స్థానిక పరిస్థితులపై పట్టు కలిగి ఉంటారన్నారు. సాధ్యమైనంత త్వరగా వారు పని చేస్తున్న గ్రామంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల అజమాయిషీ ఉండాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పెన్షన్‌కు అర్హులైన వికలాంగులను గుర్తించాలన్నారు. అనర్హులకు ఎవరికీ పెన్షన్ ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అర్హులకు ఎంతమందికి ఇచ్చినా ఇబ్బంది లేదని... అనర్హులకు మాత్రం ఒక్కరికీ ఇచ్చేది లేదన్నారు. రానున్న ఏడాది కాలంలో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని హామీ ఇచ్చారు. మిగిలిన దబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు.

## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

భాగంగానే ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఫలితాలు కూడా విడుదల అయ్యాయి. ఇక రెండో టెట్‌కు నవంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేస్తామని గతంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. టెట్ పేపర్-1కు డీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు కాగా... టెట్ పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు.

## మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తాం

-మొదటిపేజీ తరువాయి

మోదీ కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు.

తెలంగాణకు గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వందల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఆర్ఎస్ పార్టీ రెచ్చగొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారీ మంత్రి పొన్నం ప్రభాకర్.

ఇక రాష్ట్రంలోని సర్పంచ్‌ల అంశంపై బీఆర్ఎస్ నేతల చేస్తున్న ఆరోపణలపై సైతం మంత్రి పొన్నం స్పందించారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో సర్పంచుల గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ హయాంలో సర్పంచుల ఆత్మహత్యలకు కారణం అయిన వారే.. నేడు వారికి మద్దతుగా ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. సర్పంచులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్తా ఓపిక పట్టాలని ఈ సందర్భంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగాణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయింది

-మొదటిపేజీ తరువాయి

దుర్మార్గమన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పులపాలు కావడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. అధికారంలోకి రాగానే బిల్లులు చెల్లిస్తామన్న కాంగ్రెస్... ఇప్పుడు మాట తప్పడం సరికాదన్నారు. ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూడటం దారుణమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మాజీ సర్పంచ్‌ల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని... ఆ పార్టీకి క్యాడర్ కూడా లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాము వచ్చాక ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. హిందూ ధర్మం, ప్రజల ఆలోచనకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఎన్నారైలకు సూచించారు.

## ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ :** ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు

# ప్రజావాణికి 46 ఫిర్యాదులు - సమస్యలపై అధికారులకు ఆదేశాలు





-అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి , నవంబర్ 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :

జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం ప్రజావాణి ఐసీసీ జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజా రాణి ,లకు విన్నవించారు . తమ సమస్యల పై తక్షణ పరిష్కారాలు చూపాలని అర్జీలు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు హాజరైయ్యారు. సందర్భముగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు .తమ సమస్యలను వివరంగా వినిపించిన ప్రతి ఫిర్యాదుదారుని, వారి అర్జీలను ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఫిర్యాదులు అన్‌లైన్ లో నమోదు చేయడం, వాటిని పర్యవేక్షించడం , సకాలంలో పరిష్కరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రతి శాఖల పరంగా ,వారికి చెందిన ప్రతినిధులైన అధికారులు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని, పెండింగ్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా, ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు, అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఏ శాఖ అయినా తమకు సంబంధించిన సమస్యలపై సత్వరమే స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు .ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీలో మూడో స్థానంలో నిలిచిన శ్లోకాస్ శ్రీవాణి విద్యార్థి

-అభినందించిన అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

-విద్యార్థికి నగదు బహుమానం అందజేసిన టిఎన్జీఎస్ జిల్లా నాయకులు



సంగారెడ్డి ,నవంబర్ 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :

సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్లోకాస్ శ్రీవాణి హై స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అబ్దుర్ రహిమాన్ సిద్ధిఖ్ హైదరాబాదులో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ ను, అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. ఇలాంటి పోటీల్లో రాష్ట్ర దేశస్థాయిలో మరింత ప్రతిభ కనబరిచి మంచి పేరు గావించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిస్తున్నానని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి జావిద్ అలీ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఈతల పోటీలో మూడో స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ గెలవడం జిల్లాకే ఎంతో గర్వకారణం అని ఇప్పటివరకు స్విమ్మింగ్ లో సంగారెడ్డి జిల్లా నుండి ఏ ఒక్కరు కూడా పోటీలో నిగ్గలేదని రానున్న రోజుల్లో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ రాష్ట్రస్థాయి దేశస్థాయిలో మరింత కృషిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరుకుంటున్నామని అందుకు విద్యార్థిని అభినందిస్తూ టీఎన్జీవోస్ పక్షాన అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.విద్యార్థులకు మానసిక ఒత్తిడిని అదిగమొంచడానికి క్రీడలు అత్యంత అవసరమని క్రీడల్లో ముందుకు రాణించేందుకు పాఠశాల తరఫున విద్యార్థులకు పూర్తి మద్దతు ఉంటుందని ప్రిన్సిపల్ హసన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ, డివైస్ ఓ కాసిం బేగ్, టిఎన్జిఎస్ కార్యదర్శి బి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షిఫ్టింగ్ పద్ధతుల్లో మాకొద్దు కళాశాల చదువులు

-కౌడిపల్లిలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహతో మొరపెట్టుకున్న కళాశాల విద్యార్థులు

కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4

షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాల చదువులు మాకొద్దు అంటూ కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాన్వాయ్ కౌడిపల్లికి వచ్చేసరికి వందలాది మంది విద్యార్థులు నేషనల్ హైవే పైకి వచ్చి మంత్రికి వినబడేలా నినాదాలు చేశారు. దీంతో కాన్వాయ్ ని ఆపి కారు దిగి మంత్రి విద్యార్థుల వద్దకే వెళ్లారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌడిపల్లి కి డిగ్రీ కళాశాల మంజూరైన విషయం మంచిదే సార్... కాగా మా జూనియర్ కళాశాలలోనే ప్రస్తుతానికి 343 మంది విద్యార్థులు ఇప్పటికే తరగతి గదుల కొరతతో ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నాం. మళ్లీ డిగ్రీ కళాశాలను సైతం మా కళాశాలలో నడిపిస్తారంటా... డిగ్రీ కళాశాల నడిపిస్తే షిఫ్టింగ్ పద్ధతుల్లో నడిపించాల్సి వస్తుంది. షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాలలు నిర్వహిస్తే అటు డిగ్రీ ఏమో కానీ ఇటు మా చదువులకు మాత్రం ఆటంకం జరుగుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున దయచేసి డిగ్రీ కళాశాలను వేరొక చోటకు మార్చాలంటూ మంత్రికి విద్యార్థులు మొరపెట్టుకుని మెమొరాండాలని అందజేశారు. డిగ్రీ కళాశాల నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సార్ బిల్డింగ్ ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మమ్మల్ని ఇబ్బందికి గురి చేయడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నించారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టడంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ సార్ పాత్ర ఉందని విద్యార్థులు మంత్రితో మొరపెట్టుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి ఆందోళన చెందాల్సిన పనిలేదని మీ కళాశాల భవనంలోనే జూనియర్ కళాశాల విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని. అనవసరంగా ఆందోళన చెందాల్సిన పనిలేదని వారికి సర్దుజెప్పారు. దీంతో విద్యార్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, కళాశాల సిబ్బంది సురేందర్ రెడ్డి, దుర్గయ్య లతోపాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కులగనన కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-ఎంపీడీవో విజయలక్ష్మి







మోమిన్ పెట్ నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు కులగణన కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు సోమవారం మోమిన్పేట్ మండల పరిషత్ కార్యాలయంలో కూడా ఘనంగా సర్వే ను పకడ్బందీగా నిర్వహించడానికి సమావేశం నిర్వహించారు గ్రామాలలో కుటుంబ సర్వేన నిర్వహించేటప్పుడు ప్రభుత్వ సూచన మేరకు 54 ప్రశ్నలను అడిగి పకడ్బందీగా ఏ తప్పు లేకుండా నిర్వహించాలని సంబంధిత ఉపాధ్యాయులకు అంగన్వాడీ టీచర్స్ కు సంబంధిత అధికారులకు సూచించారు గ్రామాలలో వెళ్లేటప్పుడు గ్రూపు వైస్ గా వెళ్లి ప్రతిరోజు ఏడు ఇండ్లను సర్వే నిర్వహించాలని ఆమె అన్నారు ఎలాంటి అవకాశం జరగకుండా చూసుకోవాలని సరియైన కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి వివరాలు తీసుకొని తమకు ఇచ్చినటువంటి పారాన్ని పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి ఏఈఓ జయశంకర్ అంగన్వాడి సూపర్వైజర్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన అక్షర కు ఘనంగా సన్మానం

- చౌడాపూర్ మండల యువజన సంఘాల నాయకులు స్కూల్ సిబ్బంది



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 4 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని చౌడాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10.వ తరగతి విద్యార్థిని అక్షర కబడ్డీలో పోటీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబ్బడి పోటీలకు ఎన్నికైనందుకు సోమవారం చౌడాపూర్ మండల నాయకులు అక్షర ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, పి.ఈ.టి ఇసన్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,పాఠశాల చైర్మన్ అలవెలు, సలీమ్, వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్, రాము, రాజు, మణికంఠ, గోపాల్, బాల్ రాజ్, ప్రభు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

-కొనుగోలు జాప్యం రైతులకు శాపం
- వెంటనే కొనుగోలు ప్రారంభించాలి. రైతులకు టార్పాలిన్ లు అందజేయాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు ,ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యాలు బాగుపడినట్టు చరిత్రలో లేదని ప్రభుత్వం అధికారంలోకొస్తే రైతులను ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు సోమవారం మండల పరిధి మహమ్మద్ నగర్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన వ్యవసాయ సహకార సంఘం భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అధికారులకు రాకముందు అన్ని విధాలు ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతన్నలను నడిరోడ్డుపై ఈడిచ్చిందని మండిపడ్డారు ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సందరకానికి కొలతలు వేసి బోనస్ ఇస్తామనడం విడ్డూరమన్నారు కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం వర్షంలో నానూతు ఎండలో ఎండుతూ ధాన్యం పోక రైతులు పడిగాపులు కాస్తున్నారని కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు టార్పాలిన్ అందజేయడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎలాంటి శత్రువులు లేకుండా మద్దతు ధర తోపాటు బోనస్ కూడా ఇవ్వాలన్నారు రెండు లక్షల రుణమాఫీ ఇంకా 60 శాతం మంది రైతులు మిగిలి ఉన్నారని వారికి కూడా రుణమాఫీ పూర్తి చేసి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రజాక్షేత్రంలో పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంతోష్ కుమార్ రెడ్డి ,మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ ,బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, నాయకులు మహిపాల్ రెడ్డి ఎల్లం, మాణిక్య రెడ్డి, శ్యాంసుందర్రావు, నాయికోటి లింగం యువ నాయకులు పూల నవీన్ కుమార్ బెస్త అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టు ఎలా



ప్రజాజ్యోతి నవంబర్04/తలకొండపల్లి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అరెస్టు చేసిన సర్పంచులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే,రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులు,గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్.

# ఘనంగా ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం




చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి):

రంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సభ్యులు శ్రీ రామ్ నగర్ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి యువ నాయకుడు మల్లారి వైభవ్ రెడ్డి పాల్గొని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గంలో ప్రభాకర్ రెడ్డి బిజెపి పార్టీ బలోపేతానికి చాలా కృషి చేశారని అన్నారు. ప్రభాకర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, జయసింహారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ





-హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4,

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు సమీపాన నూతనంగా రూ.54 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనాన్ని సోమవారం సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన భవన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరై మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మీ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో , మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ కరుణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,తాలుకా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ,ఏ డి ఏ పుణ్యవతి, రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ ఆంజనేయులు ఆర్ఐ శ్రీహరి ,ఏవో స్వప్న, ఏ ఈ కోటేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కాజీపేట రాకేష్, నాయకులు బాన్సువాడ మహిపాల్ రెడ్డి,ఎల్లం ,గుంజరి ప్రవీణ్ కుమార్, వీరయ్య, సొసైటీ సీఈవో దుర్గ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలను ఏ ఆపద వచ్చినా ఆదుకుంటా

-నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి.



నారాయణఖేడ్, నవంబర్ 4 ప్రజా జ్యోతి:

మా పార్టీ కార్యకర్త కోసం ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. శంకరంపేట్ మండలం టింకటి గ్రామానికి చెందిన జింక కాశీరాం గారికి హార్ట్ స్ట్రోక్ రావడంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని సోమవారం పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని ఎవరు ఎవరికి ఏ ఆపద వచ్చినా తన కుటుంబ సభ్యులు వలే కాపాడుకుంటానని తెలియజేశారు. వారితోపాటు మండల తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, డిసిసిబి వైస్ చైర్మన్ కోణం అంజయ్య, గడ్డం రాములు, మంద అంజయ్య, టింకటి లింగయ్య, మానూరి విట్టల్, గొల్ల ఆశయ, జింక అల్లమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి...

**– కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**కూకట్ పల్లి, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో తలెత్తిన డ్రైనేజ సమస్యను సివరేజ్ బోర్డ్ అధికారులతో, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని, మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా మ్యాన్ హెూల్ లో పేరుకున్న పూడికను తీయాలని, అదేవిధంగా డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హెూల్ వద్ద పూడిక తీత తీయాలని అన్నారు. మ్యాన్ హెూల్ లో పేరుకున్న చెత్త చెదారాన్ని తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆదేశించారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యతగా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సివరేజ్ బోర్డు అధికారులకు తెలిపారు. అదేవిధంగా ఏదైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైనేజ్ సూపర్వైజర్ ఓం ప్రకాష్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ నాయకులు నిరంజన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు...

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ కేపిహెచ్బీ కాలనీలో ధనలక్ష్మి సెంటర్ వద్ద ఉన్న నేతాజీ పార్క్ అభివృద్ధి పనులు పూర్తి కాలేదని స్థానీలు, ఎమ్మెల్యేకి కాలనీ అసోసియేషన్ సభ్యులు చేసిన అభ్యర్థన మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి అన్ని శాఖల అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ పార్క్ అభివృద్ధి పనుల కొరకు ఇప్పటికే దాదాపు రూ.3.5 కోట్లతో ప్రారంభించిన పనులు ఇంకా పూర్తి కాలేదని వాపోయారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు సీహెచ్ ప్రభాకర్ గౌడ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రాజీ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాతూరి గోపి, రాజేష్ రాయ్, జాన్ మోసెస్, శ్రీనివాస్ రెడ్డి, రాజ్యలక్ష్మి, పద్మ, జిహెచ్ఎంసి అధికారులు డిఈ శ్రీదేవి, ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, యుబిడి డైరెక్టర్ పద్మనాభ రెడ్డి, మేనేజర్ విజయ రాణి, సమత, వాటర్ వర్క్స్ శ్రీకాంత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ మధు, ఎస్ ఎఫ్ ఏ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కార్మికురాలికి నష్టపరిహారం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

**కూకట్ పల్లి, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**




కూకట్ పల్లి నియోజకవర్గం లో బాలానగర్ ఇండస్ట్రీ ఏరియా మాధవి నగర్ లోని"పావి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" లో కార్మికురాలు రూప గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉండేది. విధులు నిర్వహిస్తున్న క్రమంలో కార్మికురాలు రూప కు మధ్యలో రెండు వేలు పూర్తిగా కట్ కావడంతో వర్క్ షాప్ యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఆ తర్వాత కార్మికురాలు కి నష్ట పరిహారం ఇవ్వకుండా వర్క్ షాప్ యజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ పంపించేవారు. ఎవరికి చెప్పినా ఎవరు ఏమి చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యం చేస్తూ మాట్లాడేవారు, రూప అనే కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు రూప కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "పవి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన నష్ట పరిహారం గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలు రూప కు నష్ట పరిహారం, 60,000/- రూపాయలు ఇప్పించారు. కార్మికురాలు రూప మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరఫున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్04:**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ 15 అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్,ఏవో జయసుధ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పి. బెన్ షాలం బాధ్యతలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్04:**

నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి బదిలీపై నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పి. బెన్ షాలం బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## విదేశీ పర్యటనకు బయలుదేరిన ఎమ్మెల్యేలు



జడ్చర్ల నవంబర్ 04 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా టూరిజం శాఖ నేతృత్వంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో లండన్ లో జరగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో తెలంగాణ ప్రభుత్వం తరఫున పాల్గొనేందుకు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారి నేతృత్వంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన పలువురు ఎమ్మెల్యే లు,టూరిజం శాఖ అధికారులతో కలిసి ఈరోజు ఉదయం లండన్ పర్యటనకు బయలుదేరడం జరిగింది.తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేయడం, పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా వారి పర్యటన సాగనుంది. ప్రపంచ పర్యాటకులకు తెలంగాణ చరిత్ర, వారసత్వ సంపద తెలిసేలా పర్యాటక శాఖ అక్కడ ఓ స్టాల్ ని ఏర్పాటు చేయనుంది. ఈ టూరిజం ఎక్స్ పోలో సుమారు 100పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొంటారు.

## వడ్ల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

**- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు:- బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి**




జడ్చర్ల నవంబర్ 04 (ప్రజా జ్యోతి)

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఐకెపి ద్వారా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోనీ సోమవారం రోజు మిడ్జిల్ మండల పరిధిలోని వల్లభరావుపల్లి బైరంపల్లి గ్రామాల్లో ఐకెపి ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె మార్కెట్ కమిటీ డైరెక్టర్లు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం అమ్మకాలు జరపాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వడ్లకి రైతులకు ఆ డబ్బులను త్వరగా చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంగారు సత్యం గౌడ్ నాయకులు గౌస్ శివప్రసాద్ జహంగీర్ నరసింహులు వెంకటేష్ గౌడ్ రమేష్ ఐకెపి అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల హరికృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**-అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగిన కూకట్ పల్లి గ్రామం...**



కూకట్ పల్లి, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ గురు స్వామి 18వ పడి సందర్భంగా ప్రత్యేక పూజలు హరికృష్ణ 18సార్లు క్రమం తప్పకుండా రామకృష్ణ గురు స్వామి చేతుల మీదుగా మాలధారణ చేసి 18వ సారీ మాలధారణ వేసుకొని కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారి యోగేశ్వర శర్మ కరకములతో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం గర్లి రాజు గురు స్వామి ఆధ్వర్యంలో జరగగా సన్నిదాన స్వాములు రాహుల్ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి మరియు తీగుల పాండు గురు స్వాముల అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాములు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అల్పారాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

## నూతన గ్రంధాలయం భవనం నిర్మించాలి.




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఆధీనంలో నేడు రాష్ట్రంలో 670 గ్రంథాలయ శాఖలు ఉన్నవి.పాఠకజన ఆలోచనలకు పదును పెట్టి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే గ్రంథాలయాలు అనేకం నేడు వసతుల లేమితో వెలవెల పోతున్నవి. వనస్థలిపురం శాఖ గ్రంథాలయం 1991 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి గారిచే ప్రారంభించబడింది. 33 సంవత్సరాల పూర్వం ప్రారంభమైన ఈ గ్రంథాలయానికి నేటికి వసతులతో కూడిన సొంత భవనం లేదు. ఎన్జీవో కాలనీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారి రేకుల షెడ్డులో ఉన్న గ్రంథాలయం శిథిలావస్థలో ఉంది. సిమెంట్ రేకులు పగిలి లోపలికి నీళ్లు చేరుతున్నవి .పాడైపోయిన కిటికీల నుండి పాములు తేళ్లు చేరి పాఠకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నవి. గోడలు కూలే స్థితిలో దశలో ఉన్నవి .గాలి వెలుతురు లేని దుస్థితి .పాఠకులకు అవసరమైన కుర్చీలు, టేబుల్ లు, ఇతర సౌకర్యాలు అరకొర గానే ఉన్నవి. 33 సంవత్సరాల క్రితం కేవలం రెండు మూడు కాలనీలు మాత్రమే ఉన్న వనస్థలిపురం నేడు 200 కాలనీలతో, 10 లక్షల పైగా జనాభాతో విస్తరించి ఉన్నది .పాఠకుల అవసర నిమిత్తం పెద్ద గ్రంధాలయ ఆవశ్యకత నెలకొని ఉన్నది. ఎన్జీవో కాలనీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు గ్రంథాలయం నిర్మాణం కొరకు 400 చదరపు గజాల స్థలం కేటాయించారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం 60 లక్షల రూపాయలు మంజూరు చేసింది. అయినప్పటికిని అనేక సాంకేతిక లోపాల మూలంగా, సమన్వయ లోపం మూలంగా గ్రంథాలయ భవన నిర్మాణం ఆగిపోయింది.ఇటీవల మూడు గుంటలు త్రవ్వి వదిలివ్వేయడమైంది. జనబాహుల్య ప్రయోజనార్థం స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేటర్లు ,గ్రంధాలయ పరిషత్తు అధికారులు, వివిధ కాలనీ సంఘాలు ,విద్యార్థి, యువజన , ప్రజా, సంఘాలు స్పందించి గ్రంథాలయ భవన నిర్మాణం చేయడానికి కృషి చేయాలని తెలంగాణ అధ్యయన వేదిక సమన్వయ కర్త భగవంత రెడ్డి ,మరియు సభ్యులు బిజిఎం రెడ్డి, అనసూయ, సాయికుమార్, జగన్మోహన్ , బుచ్చిరెడ్డి, గోవర్ధన్ , బ్రహ్మాచారి, భాస్కర్ రాజు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కట్టా. భగవంత రెడ్డి, కన్వీనర్, తెలంగాణ అధ్యయన వేదిక వారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి చట్ట ప్రకారంగా పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు




గద్వాల నవంబర్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీటి.శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాదితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను ఏలాంటి ఆలస్యం లేకుండా తక్షణ పరిష్కారం అయ్యే విధంగా కృషి చెయ్యాలని సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి తెలియజేశారు.ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి సత్యనారాయణ పాల్గొన్నారు.సోమవారం వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి -02, భర్త వేదింపులకు సంబందించి01, గొడవకు సంబంధించి01,ఇథనాల్ కంపెనీ ఏర్పాటు వద్దని01ఇతర అంశాలకు సంబంధించి 02 పిర్యాదులు రావడం జరిగింది అని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో డయల్ - 100 సేవలు కీలకం: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

-సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలి
-బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా విచారణ చేపట్టాలి
-పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్04:

ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభించబడిన డయల్ 100 సేవల నిర్వహణ పై జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బ్లూ కోర్ట్స్ ,పెట్రో కార్ సిబ్బందికి, కంట్రోల్ రూమ్ పోలీసులకు దూరదృశ్య మధ్యమం ద్వారా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు చేయవలసిన విధులు,పాటించవలసిన నియమాల కీలక సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతిరోజు ఎలాంటి సమస్యలపై డయల్ 100 కాల్స్ వస్తున్నాయా వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ సిబ్బందిని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో మరియు సమస్యలతో ఉన్న ప్రజల నుండి వచ్చే డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతంగా స్పందించి అతి త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని బాధితుల సమస్యలకు పరిష్కారం అందించే దిశగా డయల్ 100 పోలీసులు కృషి చేయాలని ఎస్పీ గారు తెలిపారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు హైదరాబాద్ కంట్రోల్ రూమ్ నుండి నేరుగా డయల్ 100 డ్యూటీలో ఉన్న పిసికి, ఎస్హెచ్ఓ కి, కంట్రోల్ రూమ్ కి సమాచారం వస్తుందని వాటిని వెంటనే గుర్తించి సంఘటన స్థలానికి డయల్ 100 పోలీసులు చేరుకునే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటినుండి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంతవరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని, సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్టేషన్ సిబ్బందిని వినియోగించుకొని సమస్యను పూర్తి చేయాలని సూచించారు. జిల్లా పోలీసులు అతి తక్కువ సమయం లో సంఘటనా స్థలాలకు చేరుకోవాలని సూచించారు. డయల్ 100 వినియోగించే టాబ్ లను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ లో అందుబాటులో ఉండే విధంగా చూసుకుంటూ, అనవసరమైన ఇతర ఏ అప్లికేషన్లను వినియోగించకుండా ఉండాలన్నారు. సిబ్బంది స్వీయ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డయల్ - 100 విధులను నిర్వర్తించడం ద్వారా రాష్ట్ర పోలీసుల కీర్తి జిల్లా పోలీసుల కీర్తి పెరిగేలా చేస్తుంది అని తెలిపారు. రాత్రి సమయాలలో, ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీలు నిర్వహిస్తూ ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్లెట్ ద్వారా, లేదా సెట్ ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు రిపేర్లు ఉంటే వాటికి సంబంధించిన రిక్వెషన్ లెటర్ పంపించి త్వరగా ఎంటీఓ ద్వారా చేయించుకోవాలని సూచించారు. వాహనాలకు సంబంధించి ప్రతినెల కండిషన్, రిపేర్లు మొదలగువి తనిఖీ చేయాలని ఎంటీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో యమ్ టి ఒ, ఆర్ ఎస్సై శివశంకర్, ఐటీ కోర్ టీమ్, జిల్లాలోని బ్లూ కోట్స్, పెట్రో కార్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వం నికి పుట్టగతులు ఉండవు

కేశంపేట నవంబర్ 4 ప్రజా జ్యోతి




తెలంగాణ ప్రాంత ప్రజల 60 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చింది సోనియమ్మ అయితే తెలంగాణను దోచుకోవడానికే బిఆర్ఎస్ దొరలు ధరణి ఫోర్టల్ ను ప్రవేశపెట్టారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. సోమవారం కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలన చేసి కుడ ప్రజల కు వరగా పెట్టింది ఏమీ లేదన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. ప్రజలను,రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు బిఆర్ఎస్ నేతలు చేస్తున్న అరాచకాలను, దౌర్జన్యాలను ఎండగడుతున్న మీడియాను ఇబ్బందులకు గురిచేసి పత్రికా స్వేచ్ఛకు భంగం కల్పించిన నైజం కెసిఆర్ కుటుంబానిదని మండి పడ్డారు ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చిన తీర్పుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలిన ఇంకా బిఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కెసిఆర్ పాలన నుండి ప్రజలు విముక్తి పొంది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సేద తీరుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల విషయంలో గత పది సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడము సిగ్గుచేటు అన్నారు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బదిలీలు చేపట్టిది ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించిందని వివరించారు. గత ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్షలను సక్రమంగా నిర్వహించకపోగా వాటిని రద్దుచేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు చేపడుతుంటే డీఎస్సీని రద్దు చేయమనడం సిగ్గుచేటని ఉద్ఘటించారు. అసమానతలను తొలగించాలాన్న లక్ష్యంతో కుల గణన చేపడితే టిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపో ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనలో అందరం కలిసికట్టుగా అభివృద్ధిని సాధించుకుందామన్నారు. తనను ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి,నాయకులు శివ శంకర్ గౌడ్, జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, నరసింహా, రఘు, కృష్ణారెడ్డి, రావుల పెంటయ్య, అగునూరు విశ్వం, పురుషోత్తం రెడ్డి, సుందరయ్య, లక్ష్మయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేత

-పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వెంకగోనీ పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఒక లక్ష రూపాయల ఎల్. ఓ.సీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజా గౌడ్ పెంట గౌడ్ తదితరులు ఉన్నారు

# ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



కొమురవెల్లి,నవంబర్ 4,(ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ రైతు భరోసా ప్రక్రియలో పూర్తిగా విఫలమైందని,అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా అందించుటలో నిర్లక్ష్య వైఖరి వహిస్తూ కాలాయాపన చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు రైతులు బ్యాంకుల చుట్టూ గత 6 నెలలుగా తిరుగుతున్న వారి అకౌంట్లలో రుణమాఫీ డబ్బులు పడలేదని అవి రిజినల్ ఆఫీసర్ అనుమతితో మాత్రమే అకౌంట్లలో జమ అవుతాయని స్థానిక బ్యాంకు అధికారులు సమాధానమిస్తూరు. దీంతో రైతులు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని అగ్రహం వ్యక్తం చేశారు గత ప్రభుత్వం రైతు ఖాతాలో ప్రతి పంట కాలంలో రైతులకు రైతు బంధు అందించి ప్రైవేటు వ్యక్తుల నుండి రుణం తీసుకోకుండా రైతులకు నేరుగా పెట్టుబడి సాయం అందించింది. రేవంత్ ప్రభుత్వం మాత్రం రైతు భరోసా అంటూ హామీ ఇచ్చి పంట పెట్టుబడి సహాయానికి ఎగనామం పెట్టిందని రైతు వ్యతిరేక ప్రభుత్వం రానున్న 5 సంవత్సరాలు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉంటుందో లేదో అని అనుమానం వ్యక్తం చేశారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో ఐడి కార్డ్ టై, బెల్టుల వితరణ



మర్కూక్ నవంబర్ 04(ప్రజాజ్యోతి )

సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం శివారు వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తుమ్మల సత్యనారాయణ సౌజన్యంతో 80మంది విద్యార్థులకు ఐడి కార్డ్, టై బెల్ట్, విద్యార్థులకు కావాల్సినటువంటి వస్తు సామాగ్రిని వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి మాట్లాడుతూ చిన్నప్పట్నుంచే మంచి క్రమశిక్షణ విద్యార్థులు అలవర్చుకొని విద్యలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున సత్యనారాయణ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి, తుమ్మ కుమార్, మధు, సృజన, పద్మజ, గ్రామ మాజీ సర్పంచ్ నరసింహులు, కనకరాజు, నరేష్ గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## తిప్పారం విద్యార్థులకు అల్పాహారం



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక / కుకునూరు పల్లి :

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో భాగంగా సాయంత్రం సమయంలో అల్పాహారం అందిచడానికి కుకునూరు పల్లి మండలం తిప్పారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ బహదూర్ ఉపాధ్యాయ బృందం ఆర్థిక సహకారంతో అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం ఎంఈఓ బి సత్తయ్య పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు తమ వంతు సహాయాన్ని అందించి అల్పాహారం అందిచడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సి ఆర్ పి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోకండి





**-సిసిఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించండి**

**- మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు**

ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ళు జరిపే (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని, సంపూర్ణ మద్దతు ధరను పొందాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పేర్కొన్నారు. సోమవారం తోగుట మండల లోని ఎల్లారెడ్డి పేట శివారు దగ్గరలో గల శ్వేంకటేశ్వరా కాటన్ ఇండస్ట్రీ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాని మెదక్ ఎంపీ రఘనందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 నుండి 12% తేమ ఉన్న పత్తికి క్వింటాల్ కి రూపాయలు 7521 నుండి 7220 వరకు మద్దతు ధర ఉంటుందని, రైతులు తమ ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ తో అనుసంధానం ఉన్న మొబైల్ నెంబర్ ను పత్తి విక్రయ కేంద్రాలను తీసుకురావాలని.ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించకుండా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని పత్తిని విక్రయించాలని అన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. . తేమశాతం లేకుండా రైతులు పత్తిని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోగుట వ్యవసాయ మార్కెట్ అధికారులు , ఏఓ మోహన్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉప సంయుక్త సంచాలకులు ప్రసాద్ రావు సీసీఐ సేంటర్ ఇంచార్జ్ సాయి చందు మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వామి పరమేశ్వర. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగడి మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విభిషన్ రెడ్డి పర్లమెంట్ కానివినర్ సంతోష్ గుప్త మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం ఉపాధ్యక్షులు చందు గౌడ్ చందాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు.ప్రవీణ్ రెడ్డి.శ్రీకాంత్ రెడ్డి.నట్ట స్వామి రెడ్డి.ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్. బెజకగామ రాజు సందీప్. చంద్ర రెడ్డి బుచ్చిరెడ్డి. రైతులు మిల్లు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## చేబర్తి, వరదరాజపూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎమ్మెల్సీ యాదవరెడ్డి**

మర్కూక్ నవంబర్ 04(ప్రజాజ్యోతి )



మర్కూక్ మండలంలోని చేబర్తి, వరదరాజ్ పూర్ గ్రామాలలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి సంబంధిత అధికారుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి , మండల ప్రజా ప్రతినిధులు,పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు చేశామని అదేవిధంగా ఈ ప్రభుత్వం కూడా రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన వారం పది రోజులలో రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని అన్నారు. రైతులు తేమ శాతం సరిగా ఉండేటట్టు చూసుకొని బ్యాగులలో ధాన్యాన్ని నింపాలని సూచించారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పిందని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. రాబోయే కాలంలో దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, కార్యదర్శి సిద్దేశ్వర్, ఏఈవో విష్ణువర్ధన్, పాక్స్ డైరెక్టర్ సంజీవ్, తాజా మాజీ సర్పంచ్ అశోక్, నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ స్వామి, బాలనరసయ్య, బబ్బురి రాములు గౌడ్,రాజిరెడ్డి, మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం పురోగమిస్తుంది

**- గర్నేపల్లి కృష్ణమూర్తి**

మర్కూక్ నవంబర్ 04(ప్రజాజ్యోతి )



ప్రజల్లో బీజేపీకి మంచి ఆదరణ ఉందని బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో పర్యటించిన బిజెపి ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా కొనసాగుతుందని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో భారతదేశం పురిగమిస్తుందని,రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం మర్కూక్ మండల ఉపాధ్యక్షుడు కొండలు, మల్లేశం, బాలకృష్ణ, భాస్కర్, బిజెపి ఓబీసీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతాం

**-రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాలను రెవెన్యూ డివిజన్ ను సాధించి తీరుతమని, ఈనెల 30న సంకల్ప దీక్ష నిర్వహించనున్నట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని సిద్దిపేట రోడ్డుకు జేఏసీ కార్యాలయాన్ని ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులతో ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు యొక్క ఆవశ్యకతను సభ్యులందరికి వివరించ దమ్ తో పాటు కార్యచరణ ప్రణాళికకు సభ్యులందరి నుండి పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఉద్యమ కార్యచరణ పై పలు ఆందోళన కార్యక్రమాలకు తీర్మానం చేశారు. ఈనెల రెండో వారంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ లతో అధికార పార్టీ అధ్యక్షులు కే. మహేష్ కుమార్ గౌడ్ ల దృష్టికి తీసుకెళ్లి చేర్యాల ప్రాంత భౌగోళిక, రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రెవిన్యూ డివిజన్ ను ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పిస్తామని తెలిపారు. ఈనెల 30న వెయ్యి మంది ప్రజలతో చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ లోని అంబేద్కర్ సర్కిల్ ముందు సంకల్ప దీక్ష చేయుటకు నిర్ణయించారు. కార్యక్రమంలో ఈ దీక్ష కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య పక్షాలైన రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాలు కుల సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. డిసెంబర్ మాసంలో చేర్యాల పట్టణంతోపాటు అన్ని మండల



కేంద్రాలలో గ్రామాలలో ప్రజలు, విద్యార్థుల చేత భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి మాసంలో పట్టణంతోపాటు అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి చేర్యాల ప్రాంత ప్రజలు ఉద్యమంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పూర్మ ఆగం రెడ్డి, కామిడీ జీవన్ రెడ్డి, తోకల ఉమారాణి, అంకుగారి శశిధర్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదయ్య, మంచాల చిరంజీవులు, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్, గద్దల మహేందర్, పందిళ్ళ నరసయ్య, మేక మల్లేశం, పాల లక్ష్మీనారాయణ, తడక లింగమూర్తి, సింగపాక కుమార్, బండారి కనకయ్య, బుట్టి బిక్షపతి, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, మన్నే సత్య వర్ధన్, గోపు ఆరోగ్య రెడ్డి, రామదుగు బాలరాజు, అంబల రాముగౌడ్, గుప్త రాందాసు, సుందరగిరి భాస్కర్, పిల్లి చంద్రం, వలబోజు నరసింహాచారి, బుంజూరు విజయ్, పూర్మ సంజీవరెడ్డి, రామగల్ల నరేష్, కామల్ల అనిల్, బండి శ్రీనివాస్ గౌడ్, మల్లిగారి నరసింహులు, పోతుగంటి ప్రసాద్, గుజ్జుక రమేష్, నంగి కనకయ్య, పర్వతం చంద్రయ్య, ఎగుర్ల ఎల్లయ్య, రమేష్, షేక్ అలీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టుల

**నంగునూరు ప్రజాజ్యోతి:**

సోమవారం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందించెందుకు నంగునూరు మండల వివిధ గ్రామాల సర్పంచులు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి రాజగోపాల్ పేట స్టేషన్ కు తరలించిన పోలీస్ సిబ్బంది అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు అనగోని పర్శరాములు గౌడ్ పంగ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా మమ్మల్ని అరెస్ట్ చేయించడం మంచిది కాదు అని మేము గ్రామాలు బాగుండాలని అప్పులు తెచ్చి ఆస్తులు అమ్మి భార్యా పిల్లల మీద ఉన్న బంగారం తాకట్టు పెట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని ఇప్పుడు డబ్బులివ్వమని అడిగితే ప్రభుత్వం అక్రమ అరెస్ట్‌కు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ధ్వజమెత్తారు ఇప్పటికైనా అక్రమంగా నిర్బంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా మాజీ సర్పంచులు వారు సొంత డబ్బులతో గ్రామాల అభివృద్ధికి చేసిన ఖర్చులు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అందడం లేదని సర్పంచ్ పదవులు అయిపోయి 9 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెండింగ్ బిల్లులు రాలేదని వారి ఆవేదన చెప్పుకుందామని శాంతియుతంగా మీ దగ్గరికి వస్తామంటే వారిని ఎక్కడికక్కడ నిర్బంధించి ఇబ్బందులకు గురి చేస్తున్నావు ప్రజా పాలన ఆంక్షలు లేని పాలన కంచలేని పాలన అని చెప్పి గద్దెనెక్కి ఈరోజు ఒక నియంత పాలన కొనసాగిస్తావున్నావ్.. సర్పంచులు అంటే ఎందుకు నీకు అంత కక్ష వారు చేసిన అభివృద్ధి పనుల ఖర్చులు భార్యా పిల్లల మీద ఉన్న బంగారాలు కుదపెట్టి కొందరు. సొంత ఆస్తులు అమ్ముకొని కొందరు. అధిక వడ్డీలకు తెచ్చి కొందరు అభివృద్ధి పనులు చేసినారు కానీ నీవు వారిపై కక్ష సాధిస్తా ఉన్నావు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క మీరు సామాజిక ఉద్యమాల నుంచి వచ్చిన గిరిజన బిడ్డగా మా అందరికీ మేలు చేస్తావని ఎంతో ఆశగా ఉండే కానీ మీరు కూడా ఇంత




అన్యాయంగా వ్యవహరిస్తారని అనుకోలేదు సర్పంచ్ల గురించి మీ నోటి నుండి ఇప్పటివరకు ఒక్క మాట కూడా రావడం లేదు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకు మంచిది కాదు అసలు ఇస్తారా ఇవ్వరా అనే ఆందోళనలో ఏమి చేయాలో ఎవరికీ చెప్పుకోవాలి అని అర్థం కాక ఆత్మహత్యలే శరణం అయ్యే పరిస్థితి వచ్చింది కాబట్టి సీతక్క ఈ సమస్యను పరిష్కరించాలి ఇలా నిర్బంధిస్తే సమస్యలు పరిష్కారం కావు.. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు చెల్లించి సర్పంచులకు న్యాయం చేయాలి డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన అదనపు కలెక్టర్



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని స్వాతి జిన్నింగ్ మిల్స్ లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సీసీఐ ద్వారా సోమవారం పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పత్తి పండించిన రైతులందరూ దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పత్తిని ఇంటి వద్ద ఆరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. పత్తి సీసీఐకి అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. పత్తిని అమ్మకానికి తెచ్చే రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకోని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉప సంయుక్త సంచాలకులు ప్రసాద్ రావు, సీసీఐ సెంటర్ ఇంచార్జ్ సాయి చందు మార్కెట్ కమిటీ సిబ్బంది మిల్లు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## తొగుట మండలంలో మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టులు సరికాదు

**– తాజా మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డ నర్సింలు యాదవ్**




**తొగుట నవంబర్04 ( ప్రజా జ్యోతి)**

తొగుట మండలంలోని ముందస్తుగా మాజీ సర్పంచులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. జేఏసీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగా తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయడం అమానుషం అని తాజా మాజీ సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డ నర్సింలు యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సర్పంచుల పై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరంగా ఉందన్నారు.

## జాతీయ రాధాకృష్ణ ఉపాధ్యాయ అవార్డు కు చందాపూర్ హిందీ పండిట్ దూడం నగేష్ ఎంపిక

**తొగుట నవంబర్04 (ప్రజా జ్యోతి):**

జాతీయ రాధాకృష్ణ ఉపాధ్యాయ అవార్డు 2024 సన్మాన కార్యక్రమంలో భాగంగా తొగుట మండలం ప్రాథమికోన్నత పాఠశాల చందాపూర్ లో పనిచేయుచున్న హిందీ పండిట్ దూడం నగేష్ కు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా సంస్థ వారు గుర్తించి తేదీ ఆదివారం రోజున హైదరాబాదులోని గ్రాండ్ కాంటినెంటల్ హోటల్ సికింద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. తెలంగాణ నుండి ఈ కార్యక్రమానికి 22 మంది ఉపాధ్యాయులు ఎంపిక కావడం జరిగింది. అందులో నగేష్ ఎన్నిక కావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఈనెల 11 నుండి జోనల్ స్పోర్ట్స్ మీట్

**- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ ఆఫీసర్ నిర్మల**





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):**

వికారాబాద్, శివారెడ్డిపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,కళాశాల లో 10 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ 11- 11-2024 తేదీ నుండి 14-11-2024 వరకు జరగనున్నాయని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ ఆఫీసర్ కే.నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జోనల్ ఆఫీసర్ నిర్మల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పరచి ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రమాదేవి, డి సి ఓ సాయి లత, ప్రిన్సిపల్స్, పి ఈ టి, పీడీలు లు పాల్గొన్నారు.

## సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి**




**ధారూర్ నవంబర్ 04(ప్రజా జ్యోతి)**

మండలంపరిది లోని నాగసముందర్ గ్రామ పరిధిలో ఉన్న పత్తి మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి గా మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు.అంతే కాకుండా రైతులకు గిట్టు బాటు ధర ఉండేటట్లు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్ మరియు డైరెక్టర్ రాము నాయకులు యాదగిరి, బాలకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొడంగల్ నవంబర్ 4 ప్రజా జ్యోతిని :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండలంలోని అప్పాయి పల్లి గ్రామంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్త , మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేట్ ధాన్యానికి రూ.2300 ప్రభుత్వం చెల్లిస్తుందని సూచించారు. సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ కలప వ్యాపారం

**నంగునూరు ప్రజాజ్యోతి:**




నంగునూరు మండలంలో వివిధ గ్రామాల నుండి విచ్చలవిడిగా అక్రమంగా కలప తరలిస్తున్నా పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు తీవ్రంగా మండిపడుతున్న మండల ప్రజలు గత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చెట్ల పెంపకం పై కోట్లాది రూపాయలు ఖర్చు చేసి గ్రామాలలో చెట్లు మొక్కల పెంపకం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భవిష్యత్తుతరాలకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చెట్లను పెంచాలనే దృఢ సంకల్పంతో వృక్షో రక్షతి రక్షితః అనే నానుడిని ప్రజలకు తెలియజేస్తూ చెట్ల పెంపకం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలు పట్టణాలు చెరువులు కాలువలు రోడ్డు పక్కన చెట్లు మొక్కలు పెంపకం పై పంచాయతీ సెక్రటరీలకు వీడియో కాన్ఫరెన్స్ లు సమీక్షలు జరిపి అవగాహన కల్పించారు అనంతరం చెట్లు మొక్కలు చనిపోతే పంచాయతీ సెక్రటరీలదే బాధ్యత అని అలసత్వం వహిస్తే సెక్రటరీలను సస్పెండ్ చేస్తామని ఓ పక్క ప్రభుత్వం చెబుతున్న అటవీ శాఖ మాత్రం కలప మాఫియాకు వంత పాడుతుండటం ఎంతవరకు సమంజసమని ప్రజలు చర్చించుకుంటున్నారు. నంగునూరు మండలం అక్రమ కలప మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుండడం గమనార్హం ప్రతిరోజు మండలం నుండి చెర్యాల హుస్నాబాద్ ట్రాక్టర్ లో తరలుతున్నా గాని చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. అటవీశాఖ అధికారులు తెలిసీ తెలియనట్టు మిన్నకుండి పోవడం ఇక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎవరైనా సమాచారం ఇచ్చిన పట్టించుకునే నాథుడే లేడని ఒకవేళ ట్రాక్టరు పట్టుకుంటే యజమానులతో కుమ్మక్కై ఇన్ని వేలరూపాయలు కావాలని డిమాండ్ చేసి ప్రభుత్వ పరంగా మాత్రం వెయ్యి రూపాయలు నామమాత్రపు ఫైన్ వేసి విడిచిపెట్టడం ఎంతవరకు సబబు అని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఒక్క చెట్టు నరకాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అటువంటిది వందల చెట్లు నరకడం కట్టెల కోత అనుమతి లేని మండీలకు తరలిస్తూ అనుమతులు ఉన్న మండీలకు ఒక చెట్టు కోతపెట్టాలంటే చెట్టు అనుమతి తీసుకొని తుండ్ల లెక్కన డబ్బులు కట్టి అటవీ శాఖ అనుమతి పొందాల్సిందే కానీ పలుమండీలలో ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా అధికారులతో కుమ్మక్కై ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.అక్రమ కలప ఎగుమతి ఎంత బాగా చేస్తున్నారో అర్థమవుతుందని ప్రజలు వాపోతున్నారు. ఓ పక్క ప్రభుత్వం అక్రమ కలప వ్యాపారుల పై వాల్టా చట్టం ప్రయోగిస్తామని చెప్పినా ఇప్పటివరకు ఏ ఒక్కరి పైన వాల్టా చట్టం పెట్టలేదని ఇదే అదనుగా అక్రమ కలప వ్యాపారులు అటవీ శాఖ అధికారులు కోట్లకు పడగలెత్తుతున్నారని నియోజకవర్గ ప్రజలు ప్రతినిత్యం చర్చించుకుంటున్నారు. అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడం ఇప్పటివరకు ఎన్నోసార్లు దినపత్రికలలో వచ్చినా అధికారులపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం ఇప్పటికైనా ప్రభుత్వం అటవీ శాఖ అధికారులు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాయపోల్ మండల రైతు వేదికలో బిసి సమగ్ర కుల గణన పై అవగాహన సదస్సు

**-నిర్వహించినరాయపోల్ తహసిల్దార్ దివ్య**

**-మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ బాబు నాయక్**



**రాయపోల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి**

రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కులగణపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని రాయపోల్ తహసీల్దార్ దివ్య, ప్రత్యేక అధికారి బాబు నాయక్, దౌల్తాబాద్ మండల తహశీల్దార్ చంద్ర శేఖర్ రావు అన్నారు. సోమవారం రాయపోల్ , దౌల్తాబాద్ మండల పరిధిలో రైతు వేదిక కార్యాలయంలో బిసి కులగణపై అధికారులకు సమాచారం టీచర్లకు అవగాహన సదస్సు కల్పించారు. రెండు మండలాల పరిధిలో బిసి కులగణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూబిసి కులగణపై అవగాహన కల్పించారు. గ్రామాల వారిగా కులగన చేసేందుకు ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎంపీడీవో బాలయ్య, దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంఈఓలు గజాల కనకరాజ్, సత్యనారాయణ రెడ్డి,ఎంపీఓ గఫూర్ ఖాద్రి, శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ఖాన్, ఏపీఎం కిషన్ అంగన్వాడి సూపర్వైజర్లు గిరిజ,అనురాధ,షబానా వివిధ శాఖల అధికారులు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):**



గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రూప్-3 పరీక్షకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించేందుకు 31 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 20, తాండూర్ లో 1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10,196 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ ఏర్పాట్లను చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశ అనంతరం జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలోని పరీక్ష పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమును అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. సమీక్ష సమావేశంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్ర కుమార్, అసిస్టెంట్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్ రెడ్డి సుధీర్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ లు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు. సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహించే క్రమంలో ఎన్యుమరేటర్లు సున్నితంగా ప్రవర్తించాలని ఆయన తెలిపారు.



ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ఇంటి యజమాని తెలిపిన వివరాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా పొందుపరచాలని ఆయన సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 04(ప్రజా జ్యోతి):**

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాల్ లో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ . అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రల తో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (132) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించాలని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం



కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంచినందుకు కృతజ్ఞతలు

**-మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యార్థులు**

**పరిగి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్కాపూర్ గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంక్షేమ పాఠశాల, వసతిగృహంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి బిసి గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ షాలిని ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా విద్యార్థుల కాస్మెటిక్, డైట్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మెటిక్, మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని



ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాలు, అన్ని వసతి గృహాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపును వెంటనే అమలు చేయడంతో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ప్రభ,డిప్యూటీ వార్డెన్ అశోక్,రాజీవ్,లలిత శ్రీనివాస్,భరత్ అధ్యాపక బృందం,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన సోమ్లా నాయక్

**కొడంగల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకునిగా బోధన నిర్వహిస్తున్న సోమ్లు నాయక్ కు బంజారాల సాంఘిక ఆర్థిక పరిస్థితులు నల్గొండ జిల్లా అనే అంశంపై డాక్టర్ ఎమ్. శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో పీహెచ్‌డీ పట్టా పొందారు, ఐదు సంవత్సరాలలో తన పరిశోధన పూర్తి చేసుకున్న సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పీహెచ్ డి పట్టాను అందుకున్నారు. సోమ్లా నాయక్ చదువుపై మక్కువతో పీహెచ్‌డీ పట్టా సాధించడం గమనార్హం, పీహెచ్ డి పట్టా సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు దిక్సూచిలా నిలిచాడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి పీహెచ్ డీ పట్టా అందుకోవడం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఫియా ఖానం, వైస్ ప్రిన్సిపల్ రాంబాబు,ఈ సందర్భంగా సోమ్లా నాయక్ మాట్లాడుతూ పీహెచ్ డి పట్టా పొందడానికి సహకరించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాసరావు కు తన జీవిత భాగస్వామికి , స్నేహితులకు, బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, పిహెచ్ డి పై ఉన్న మక్కువతో మొక్కవోని దీక్షతో పీహెచ్డీ పూర్తి చేసి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బొంరాస్ పేట్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:**

బొంరాస్ పేట్ మండల కేంద్రంలో సోమవారం రోజు పిఏసిఎస్ డైరెక్టర్ జయ కృష్ణ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. జిల్లా గ్రంథాల చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, గిట్టుబాటు ధరకే రైతులు అమ్మి లాభపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, రాములు, మల్లేష్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిని సకాలంలో విడుదల చేయండి

**బొంరాస్ పేట్ నవంబర్ 4 ప్రజా జ్యోతి:**



బొంరాస్ పేట్ మండల పరిధిలోని లోతుకుంట తాండ గ్రామానికి చెందిన ఉమేష్ నాయక్ ప్రజా జ్యోతి ముఖాముఖిగా పడుతూ... గ్రామంలో సరైన సమయానికి మిషన్ భగీరథ నీరు విడుదల చేయడం లేదని ,వాటర్ ట్యాంక్ కు భగీరథ పైప్ లైన్ లింక్ చేసి ,నీటిని నిల్వ చేసి , గ్రామస్తులకు అనుకూల సమయంలో విడుదల చేయండి. దీనిపై ప్రభుత్వా అధికారులు దిష్టి సరించి సత్వరంగా పరిష్కరించాలి అన్నారు.

# రాజేందర్ రెడ్డి కి ఎల్ఓసి అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్,



**ధారూర్ నవంబర్ 04(ప్రజా జ్యోతి)**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ధారూర్ మండల పరిధిలోని మోమిన్ కుర్దు గ్రామానికి చెందిన పి.రత్నమ్మ అనారోగ్య కారణంగా పార్టీ నాయకులు మల్లేష్ మండల నాయకులను కలిసి స్పీకర్ దృష్టికి తీసుకుపోయారు. వెంటనే స్పందించిన స్పీకర్ కుమారుడైన రాజేందర్ రెడ్డి కి చికిత్స నిమిత్తం పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎల్ఓసి అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాన్ సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి బాలకృష్ణ యాదగిరి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి

యాలాల్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి

రైతు సంక్షేమమే పరమావధిగా రైతులు రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పగిద్యాల, రాస్నం, మండల కేంద్రం , బెన్నూరు లలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ను ఇవ్వనున్నామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో వాటిని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. మండల పరిధిలోని రోడ్లకు త్వరలోనే మహర్దశ పట్టనుందన్నారు. బాగాయిపల్లి చౌరస్తా నుండి కమల్ పూర్ వరకు త్వరలోనే డబుల్ రోడ్డును ప్రారంభించుకోబోతున్నామన్నారు. జుంటుపల్లి కోటిపల్లి ప్రాజెక్టుల ను పూర్వ వైభవానికి తీసుకువస్తామన్నారు. త్వరలోనే తాండూరు వికారాబాద్ రోడ్డు పనులు పూర్తికానున్నయన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ప్రజలను పట్టించుకోలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి



లక్ష్యంగా రైతుల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాలప్రెడ్డి, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి మాజీ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ సిద్దిరాల శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప డైరెక్టర్ మొగ్గ అక్బర్ బాబాఎంపీటీసీలు లక్ష్మప్ప హాజీపూర్ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఒక కుటుంబ వివరాలు మరో కుటుంబానికి తెలియకూడదు.

**– మండల ప్రత్యేక అధికారి ఎన్.మల్లేశం,**

ధారూర్ నవంబర్ 04(ప్రజా జ్యోతి)

ఇంటింటి కుటుంబ సర్వే చేసేటప్పుడు ఒక కుటుంబ వివరాలు మరొక్క కుటుంబానికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే కుటుంబ సర్వే చేసిన పత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీయకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎన్ మల్లేశం అన్నారు.సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి. నర్సింలు అధ్యక్షతన ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి ఎన్. మల్లేశం పాల్గొని మాట్లాడుతూ.... ఇంటింటి కుటుంబ సర్వే తప్పులు లేకుండా ఒక కుటుంబానికి సంబంధించిన విషయాలను మరొక కుటుంబానికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సర్వే చేసిన పత్రాలు ఫోటోలు తీయకుండా చూసుకోవాలని ఆరు నుండి 18 వరకు పూర్తి చేయాలని అలాగే ప్రతి ఇంటికి సమగ్ర సర్వే స్టిక్కర్ వేయాలని



సూచించారు.ఎన్యుమరేటర్లు.సూపర్వైజర్లు సహకరించి సకాలంలో సర్వే పూర్తి చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బి, నర్సింలు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం





**-దళారులను నమ్మి మోసపోవద్దు**

**-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

బషీరాబాద్ నవంబర్ 4 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో సోమవారం రోజు నవాంద్గి సొసైటీ ఆధ్వర్యంలో, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత తు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. దొడ్డు రకం క్వింటాల్ కు రూ.2,320, సన్నాలకు రూ.2,820 మద్దతు ధర అందిస్తున్నామని పేర్కొన్నారు, రైతులకు మిగిలిన రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ లోపల చేయిస్తామని అన్నారు, కాసిం పూర్ గ్రామానికి త్రాగడానికి మంచినీటి వాటర్ ట్యాంకి ఒక హెల్త్ సెంటర్ గ్రామస్తులు అడిగారు త్వరలో మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు, కాశీం పూర్ ప్రాంతంలో కూడా సొసైటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రపోదులు పంపిస్తామని, టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేయడం జరిగింది కాంగ్రెస్ అంటేనే సంక్షేమ పథకాల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ నాగలింగ చారి, డిస్ట్రిక్ మేనేజర్ సివిల్ సప్లై విజయలక్ష్మి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ చందర్ నాయక్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌతం, సొసైటీ సీఈఓవెంకటయ్య సిబ్బంది బందప్ప, సుధాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింలు, వెంకట్ రెడ్డి, సూర్య నాయక్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకుఒక వరంలాంటిది

**-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



బషీరాబాద్ నవంబర్ 4 ప్రజా జ్యోతి

బషీరాబాద్ గ్రామానికి చెందిన తులసి బాయ్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తులసి భాయి కుటుంబ సభ్యులకు రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేలు) ఎల్ఓసీ మంజూరు చేయించి చెక్కును అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఎల్ ఓ సి చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డిసీసీ వైస్ చైర్మన్ రవి గౌడ్, డైరెక్టర్ హనుమంతు, బన్సీ తదితరులు పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన పదోన్నతి పొందిన పరిగి సిఐ శ్రీనివాస్

పరిగి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నేతి.శ్రీనివాస్ డిఎస్పీగా పదోన్నతి పొందారు. సోమవారం నగరంలోని డిజిపి కార్యాలయంలో డిజిపి జితేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎనిమరేటర్స్, సూపర్వైజర్స్ లకు శిక్షణ

పరిగి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ లకు శిక్షణ కార్యక్రమము సోమవారం పరిగి మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించారు. ఇందులో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో ఎం.ఎ కరీం సూచించారు. సర్వే పై శిక్షణకు సంబంధించిన అంశాలను వివరించారు. శిక్షణ తరగతులలో వారు మాట్లాడుతూ ఈనెల 6 నుండి 18 వరకు సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. తదుపరి కుటుంబ సర్వే పూర్తి చేసిన అనంతరం ఆ ఇంటి తలుపులకు ప్రభుత్వం ద్వారా అందించిన స్టిక్కర్లు అతికించాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులలో పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు, ఎంఈఓ యం గోపాల్, ఏఎస్ఒ హర్షిత, మున్సిపల్ కమీషన్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు సరైన మద్దతు ధర**

**-జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి**

**అందోలు, నవంబరు04 (ప్రజాజ్యోతి):**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అందోలు మండలంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సందర్భంగా జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అందోలు మండలంలో సోమవారం కన్సాన్ పల్లి, బ్రాహ్మణ పల్లి, అక్సాన్ పల్లి గ్రామాల్లో వరి కొనుగోలు సెంటర్ల ప్రారంభోత్సవానికి హజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి రైతులతో మాట్లాడారు. రైతులు దాన్యంలో తేమ శాతం14 వచ్చే వరకు ఆరబెట్టాలని సూచించారు. మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయడం జరుగుతుందని ఈ విషయంలో రైతులు సహకరించాలని అన్నారు. తరుగు లేకుండా తమ ధాన్యాన్ని అమ్మదలచిన రైతులు దాన్యంలో ఫోల్లు లేకుండా చూడాలని అవసరమైతే సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన యంత్రం సాయంతో ధాన్యం జల్లించి నాణ్యమైన ధాన్యాన్ని తూకం వేయచుకోవాలన్నారు. వరి ధాన్యం ఎ గ్రేడ్ రకానికి రూ.2320, సాధారణ రకం రూ.2300 ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందడానికి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాని,



రైతులకు సరైన మద్దతు ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే లభిస్తుందని అన్నారు. దలారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. అనంతరం నూతనంగా జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన జగన్ మోహన్ రెడ్డికి కన్సాన్ పల్లి కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మానాభరెడ్డి, అందోల్ జగన్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిపాల్, బాలయ్య, వీరన్న, వెంకట్ రెడ్డి, రమేష్ గౌడ్, క్రిష్ణ, రైతులు దర్శనం, జైరాంలు, సత్తయ్య, దుర్గయ్య, రమేష్, సంగమేశ్వర్, యాదయ్య, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలకు ప్రాధాన్యమివ్వాలి

**-గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**

**అందోలు, నవంబరు04 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో లంబాడాల జనాభా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా దక్కాలని, ప్రధానంగా రాజ్యాధికారంలో ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉందని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సోమవారం సంగారెడ్డిలో గల గిరిజన సంక్షేమ సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు గిరిజన లంబాడాలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని తర్వాత వారిని పట్టించుకోవడం లేదన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు గిరిజన లంబాడాలకు సీట్లు కేటాయించాలన్నారు, తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా గిరిజనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గిరిజనులకు మంత్రి పదవి కేటాయించకపోతే త్వరలో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి చేస్తామన్నారు.




కార్యక్రమంలో గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ పాండ్య నాయక్, మాజీ ఉపసర్పంచ్ నాము నాయక్, రూప్ సింగ్, జైసింగ్, రాజు, శీను, బాల్ రాజ్, రంగలాల్, అనిల్, గణేష్, అకేష్, సురేష్ నాయక్, గణేష్ లు పాల్గొన్నారు.

# కష్టపడితే కాంగ్రెస్ లో భవిష్యత్తు ఉంటుంది

**- సుహాసిని రెడ్డి ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు**

**కొల్చారం ( ప్రజాజ్యోతి )**

జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా మెదక్ లో ప్రమాణం స్వీకారం చేయనున్న చిలుముల సుహాసిని రెడ్డి కార్యక్రమానికి సోమవారం నాడు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు..ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిల సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ తరఫున పూల బొకే అందించి శాలువాతో ఘనంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడ్డ వారికి కచ్చితంగా గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు.సుహాసిని రెడ్డి కి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి గౌడ సంఘం అధ్యక్షు లు



గజిని వెంకట గౌడ్. ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్. జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి కొల్చారం మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి ,మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం. కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ అచ్చన్నపల్లి శ్రీరాములు. మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి నాగరాణి నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం గౌడ్ సత్యనారాయణ. పహాన్ నాగభూషణం గౌడ్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ జనార్దన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి పెద్ద శ్రీశైలం. నరేష్ నర్సాగౌడ్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 13 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్ (టౌన్) నవంబర్ 04 (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ కార్యాలయం అధికారులు తెలిపారు.అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని ఫిర్యాదులను స్వీకరించారు. తగు న్యాయం గురించి 3,భూమి పంచాయతీలకు సంబంధించి 9, భార్యాభర్తల పంచాయతీకి సంబంధించి ఒక ఫిర్యాదు వచ్చిందని అధికారులు తెలిపారు.

# శ్రీ మిత్ర ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులుగా గాసం నరసింహ ముదిరాజ్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):**



పేదవారికి విద్య,వైద్యం, సంక్షేమంలో సేవ చేయడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీ మిత్ర ఫౌండేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా మక్తల్ నియోజకవర్గానికి చెందిన గాసం నరసింహ ముదిరాజ్ శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గాసం నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పేద ప్రజలకు విద్య,వైద్యం ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాలో వినగబడిన జిల్లా ఏదైనా ఉంది అంటే నారాయణపేట జిల్లా అని ఇక్కడ ప్రజలు అనునిత్యం విద్య, వైద్యం ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఉంటారు. పేదవారికి సాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇచ్చిన శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# నాగ్సన్ పల్లి డీసీఎంఎస్ వరి కొనుగోల కేంద్రాన్ని తనిఖీ చేసిన ( ఆర్ అండ్ బి) ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి చందన

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4**



మండల పరిధిలోని నాగ్సన్ పల్లి డి సి ఎం ఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ( ఆర్ అండ్ బి) ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు ఉమ్మడి జిల్లా వరి కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారిని హరిచందన తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మేంచు నాగేష్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తాసిల్దార్ ఆంజనేయులు ఉన్నారు

## మాజీ సర్పంచులు..ముందస్తు అరెస్ట్



**పాపన్నపేట,అక్టోబర్ 04(ప్రజాజ్యోతి):**

గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు చేసిన పనుల కై పెండింగ్ బిల్లుల రూపంలో చెల్లించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతను ప్రశ్నించే కార్యక్రమంలో భాగంగా సర్పంచులు ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఈసమావేశానికి హాజరు కావడానికి హైదరాబాద్ వెళ్లిన పాపన్నపేట మండల మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కుమ్మరి జగన్నాథం ని కొండాపూర్ లోని ఆయన స్వగృహంలో సోమవారం ఉదయం పోలీస్ లు గృహ నిర్భంధం చేశారు.అనంతరం గచ్చిబౌలి ఠాణా కి తరలించారు.కాగా పాపన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ని స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ అరెస్ట్ లని మండల భారాస నాయకులు బాబాగౌడ్,సొంగ దుర్గయ్య తీవ్రంగా ఖండించారు.

## మూఢనమ్మకాలు వద్దు..సైన్స్ ని నమ్మండి



**పాపన్నపేట,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**

సైన్స్ .. మూఢనమ్మకాలు అనే అంశం పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాపన్నపేట జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ నర్సింలు అధ్యక్షత న విజ్ఞానవేదీక నరేష్ విద్యార్థులకు మూఢనమ్మకాలు నమ్మద్దు,సైన్స్ ను మాత్రమే నమ్మలని ప్రయోగ రూపంలో చూపెట్టి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులలో ఉన్న మూఢనమ్మకాల పై ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు.అలాగే విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్ తీసుకొని విద్యార్థులకు లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సంగన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి

**కంగ్టి, నవంబర్ 4(ప్రజాజ్యోతి)**

కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కంగ్టి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 14 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.? పేదింటి ఆడబిడ్డ పెళ్లికి భారం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం, మాజీ ఎంపీపీ మాధవరావు , శివాజీ రావు, కుర్తె శ్రీనివాసరెడ్డి, జ్ఞానేశ్వర్,కాలే రాజు, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం





**-ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ**


**మెదక్ (ప్రజాజ్యోతి )**

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మెదక్ గ్రంథాలయ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డి ని ప్రమాణ స్వీకారం చేయించారు.సోమవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంధాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో కలిసితో కలిసి మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా గ్రంథాలయ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. పుష్పగుచ్చాలతో శాలువాలతో మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసిని రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ నూతనంగా గ్రంధాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసిని రెడ్డి వారికి మంత్రివర్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనని చెప్పారు.మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు ప్రతి వ్యక్తి అమ్మాయిలే గాని అబ్బాయిలు గాని, జీవితంలో మిమ్మల్ని ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్ఫోన్లకు బానిసలు అయ్యి పుస్తకాలు చదివేవారు కనపడటం లేదని, ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యానని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటున్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావన నాలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందని చెప్పారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ పుత్రుడు కావాలనదే నా తపన అని లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలి అని అన్నారు.రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే నా భవిష్యత్తు నా కుటుంబం నా పిల్లల భవిష్యత్తు రాబోవు ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతి లో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు.అలాంటి మార్పుకు పునాది పుస్తకం అని చెప్పారు. సిఎస్ ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మన లైఫ్ లైబ్రరీలో చదువుకోవడానికి ఉంచుతున్నామన్నారు మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్దిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు. మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మన పిల్లలకు తెలియపరచాలన్నారు. ఐదు శాతం లిటరసీ అంటే ఏ పరిస్థితుల్లో ఉన్నాం అనే విషయాన్ని కొస్తే, ఈ అంశంలోమార్పు సత్తరించుకోవాలన్నారు.ధర్మం, న్యాయం, తిరుగుబాటు చేసే శక్తి ఉండే మనలో ఆనాటి రాచరిక వ్యవస్థ ఏ రాజైన ఎవరైనా ప్రజాస్వామ్య ప్రజలను గొంతు నొక్కే పరిస్థితి చేస్తే కచ్చితంగా సమాజంలో తిరుగుబాటు బయటికి వస్తుంది అని చెప్పారు. లైబ్రరీ మూమెంట్ జర్నలిస్టు ప్రధాన పాత్ర పోషించారు అని అన్నారు. 77 స్వతంత్ర ఉద్యమంలో మన తెలంగాణ ఉద్యమం ప్రాంత ప్రీతి, భాషా ప్రీతి, దేశ ప్రీతి సిద్ధాంత రూపంలో మార్చుకుని సమాజాన్ని ముందుకు నడిపించేది 10% ధర్మాన్ని 10% విప్లవాన్ని 10% తిరుగుబాటుతనాన్ని సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర కూడా 10%. ప్రస్తుత సమాజంలో 10% అనేది తగ్గుతుందని ఆందోళన ఎందుకంటే మనలో స్వార్థం పెరుగుతుంది సమాజంలో అవసరాలు మారుతున్న ఆలోచన విధానం సమాజ మార్పులు భావజాలాలు స్వభవాన్ని సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు.గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శిలుమల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంధాలయాలు ఏర్పాటు చేయడం ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్రచ్చును స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారని చెప్పారు.గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శాసనసభ్యులు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తున్నాం

**- నర్సాపూర్ లో త్వరలో ఐసీయూ,ఎన్ డి సి,అత్యవసర వైద్యశాఖ,ట్రామా కేంద్రాల ఏర్పాటు**
**- ఐదు బెడ్లతో డయాలసిస్ కేంద్రం సేవలందిస్తుంది**
**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**





**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**

నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ. 50.00 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ,నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనీ, ప్రారంభించారు.నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో, 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం రోగులు: 22 మంది రోగులు నర్సాపూర్-7, కౌడిపల్లి-5, కుల్చారం మండలం - 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు వారానికి 3 సార్లు : 14 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లుగా వివరించారు.ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖ లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు.మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు, అనంతరం కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం

**- ఎన్యుమరెటర్లకు శిక్షణ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు, ఎంఈఓ పురం దాస్**



**చేవెళ్ల నవంబర్ 4 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్టం ప్రభుత్వం తలపెట్టిన “బీసీ కుల గనణ” ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సోమవారం చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు ఎంఈఓ పురన్ దాస్ చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బీసీ కుల గనణ నవంబర్ 6 మొదలు నవంబర్ 30వరకు జరుగుతుందన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే అంశాలపై ఈ కులగనణ ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనికోసం ఎన్యుమరేటర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత ఇంటికి స్టిక్కర్ అంటించాలని నవంబర్ చివరిలో ఆన్లైన్లో పక్కగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఠలేశ్వర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావు లేకుండా సర్వేను నిర్వహించాలి

**- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**
**- సమగ్ర సర్వేపై ఐకెపిలో ఎన్యూమరేటర్లకు శిక్షణ**



**యాచారం, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, ఉపాధి, కుల (సమగ్ర కుటుంబ) సర్వేపై సోమవారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐకెపి కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు, (ఉపాధ్యాయులు) సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇంటింటి సర్వేను ఏ విధంగా నిర్వహించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రొజెక్టర్ల సహాయంతో వీడియోల ద్వారా పలు సూచనలు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న ఆలోచన విధానంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టడంతో పాటు ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందని అన్నారు. కుటుంబం వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. కుటుంబ యజమాని తెలిపిన వివరాలను మాత్రమే సర్వేలో పొందుపరచాలన్నారు. సమగ్ర కు టుంబ సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలంతా తప్పనిసరిగా సహకరించాలని అన్నారు. శిక్షణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మండల స్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు. శిక్షణలో ఎంపీఓ శ్రీలత, ఎంఈఓ పాండురంగారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వనదుర్గా క్షేత్రం..కార్తీక శోభ



**పాపన్నపేట,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**

కార్తీక మాసం సందర్భంగా సోమవారం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ గంగమ్మ కి గంగహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే దుర్గమ్మ ప్రధాన ఆలయంలో మహా లింగం రూపంలో ప్రత్యేక దీపారాధన చేశారు.మట్టి ప్రమిదల దీపాల కాంతులతో వనదుర్గమ్మ ఆలయ ప్రాంగణం కార్తీక శోభ ను సంతరించుకుంది.

# ఇంటింటి సర్వేకు ఎనుమరేటర్లకు శిక్షణ



**సిర్గాపూర్ నవంబర్ 04(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆఫీసులో ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుండి చేపట్టనున్న ఇంటింటి సర్వేకొరకు సిబ్బందికి సర్వేపై మాస్టర్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మల్సూర్ నాయక్ మాట్లాడుతూ...గ్రామాల్లో నెల 6 నుండి శిక్షణ పొందిన సిబ్బంది ఇంటికి వెళ్ల సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉమాశంకర్, ఎంఈవో శ్రీనివాస్, ఏపివో బస్వరాజు, ఎంపివో బ్రహ్మం, టీచర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామల అభివృద్ధి చేసే చిత్తశుద్ధి లేని కాంగ్రెస్

**సిర్గాపూర్ నవంబర్ 04(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ రాజ్ శేరికర్ సోమవారం మాట్లాడుతూ.. .సర్పంచ్లు గ్రామ అభివృద్ధి కోసం పనులు చేసి పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే సర్పంచ్ లను అరెస్ట్ చెపిస్తారా ?. అందుకేనా సంవత్సరం నుంచి సర్పంచ్ ఎన్నికలు పెట్టడం లేదని అరుణ్ రాజ్ శేరికర్ మండిపడ్డారు. రైతు బంధు, రైతులకు రుణ మాఫీ, మహిళలకు నేలకు రూ.2,500/- ఇస్తామని, గ్యాస్ తగ్గించి ఇస్తామని,పించేన్లు పెంచి ఇస్తామని, నిరుద్యోగ బ్రూతి ఇస్తామని తెలంగాణా ప్రజలకు మొండి చేయి చూపించిన కాంగ్రెస్ అన్నారు. మీకోక హెచ్చరిక తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు ఖచ్చితంగా ఈ సారి గెలిచేది బీజేపీ అని గుర్తు పెట్టుకోండన్నారు. కాంగ్రెస్ గెలిచి సంవత్సరం పూర్తయింది తెలంగాణ ప్రజలకు మీరు ఏమి చేయలేదని అన్నారు. యే మొహం పెట్టుకొని లోకల్ ఎలక్షన్స్ లో నిల్చుంటారో తెలంగాణా ప్రజలకు సమాధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వాలని అరుణ్ రాజ్ శేరికర్ డిమాండ్ చేసారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల నవంబర్ 04(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేయాలని చేవెళ్ల యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుడిపల్లి పెంటరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిని చేవెళ్ల యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుశాంత్, చేవెళ్ల యువజన కాంగ్రెస్ నాయకులు బీర్లగణేష్ యాదవ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాలమూరు ముద్దుబిడ్డ సీనియర్ నాయకులు శివసేన రెడ్డి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. పార్టీ ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా నియమించిదన్నారు. రాష్ట్రములో సీఎం నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు.

## ఐడీఏ నుంచి 'సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్' పొందిన డాబర్ రెడ్ టూత్ పేస్ట్




**ముషీరాబాద్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**
ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడీఏ) నుంచి ప్రతిష్ఠాత్మక 'సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్'ను అందుకున్న భారత దేశపు మొట్ట మొదటి స్వదేశీ ఆయుర్వేద టూత్ పేస్ట్ బ్రాండ్‌గా డాబర్ రెడ్ పేస్ట్ నిలిచిందని డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ జుగ్రాన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 5 వేల మందికి పైగా ప్రముఖ దంతవైద్యులు, దంతవైద్య విద్యార్థులు హాజరైన వరల్డ్ డెంటల్ షోలో ఈ ప్రకటన వెలువడిందని తెలిపారు. బ్రాండ్ ప్రత్యేకమైన ఆయుర్వేద వారసత్వంతో పాటు డాబర్ రెడ్ పేస్ట్‌కు వైద్య పరంగా నిరూపితమైన ప్రయోజనాలను ఇది ప్రదర్శించిందన్నారు. ఐడీఏ గౌరవ సెక్రటరీ జనరల్ డాక్టర్ అశోక్ ధోబ్లే మాట్లాడుతూ భారత దేశపు మొట్ట మొదటి స్వదేశీ బ్రాండ్ గా ఈ గుర్తింపు, గౌరవాన్ని అందుకోవడం గర్వకారణం అన్నారు. మెరుగైన నోటి సంరక్షణ కోసం ఆధునిక సైన్స్, ఆయుర్వేదం మధ్య అంతరాన్ని పూడ్చడంలో ఇది ఒక ముందడుగు అని పేర్కొన్నారు.

## బీహార్ సహయోగ్ సమితి తెలంగాణా ఆధ్వర్యంలో నేడు 'ఛత్ పూజ'



**ముషీరాబాద్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**
ప్రతి సం. మాదిరిగానే ఛత్ పూజ కార్యక్రమాన్ని బీహార్ సహయోగ్ సమితి తెలంగాణా ఆధ్వర్యంలో ఈ సం. కూడా బటక్మా ఘాట్, బండ చెరు ఆనంద్ బాగ్, సఫిల్‌గూడ, మల్కాజ్‌గిరిలో ఘనంగా ఈనెల 5 నుంచి నిర్వహిస్తున్నామని కమిటీ చైర్మన్ బినయ్ కుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 5న ప్రారంభమై నవంబర్ 6న ఖర్నా ఘర్, 8న ఉదయం జరిగే రెండవ అర్ఘ్యంతో సాయంత్రం మొదటి అధ్యాయం ముగుస్తుందన్నారు. ఆ వ్యక్తులను పూర్తి స్థాయిలో ఆదుకుంటామని, తెలంగాణ ప్రభుత్వం ద్వారా క్లీనింగ్ పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా ఈఈ లక్ష్మణ్, ఏఈఈలు ప్రభుత్వం ద్వారా పూర్తి ఏర్పాట్లు చేయాలని కోరారు. లోకయ్య, ఏఈ సత్యలక్ష్మి, సీహెచ్ సాగర్ ఘాట్ వద్దకు వచ్చి ఛత్ పూజ ఏర్పాట్లను పరిశీలించి సకాలంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజవంతం చేయడానికి రాజనారాయణ్ సింగ్, సాగర్ భగత్, మనోజ్ భగత్, వికాస్ యాదవ్, మనోహర్ భగత్, దినేష్ యాదవ్, సతీష్ యాదవ్, హరీష్ యాదవ్, శివకుమార్ యాదవ్ లతో టు యువజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సహకరిస్తున్నట్లు చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాల గేటు మీద పడి బాలుడు మృతి





**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 4 (ప్రజాజ్యోతి)**
కన్న కొడుకును ముస్తాబు చేసి స్కూలుకు పంపించి చదువుకొని తిరిగి సాయంత్రానికి ఇంటికి వస్తాడు అనుకున్న ఆ తల్లిదండ్రుల ఆశలు ఆవిరైపోయాయి. స్కూలుకు వెళ్లే ముందు తన ఒడిలో ఆడుకున్నా పసి బాలుడు విగత జీవిగా పడి ఉండడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. దీనికి సంబంధించి హయత్ నగర్ పోలీసులు అందించిన సమాచారం ప్రకారం హయత్ నగర్ డివిజన్ ముదిరాజ్ కాలనీలో నివసిస్తున్న వడ్డెర కులానికి చెందిన ఆలకంటి అజయ్ (6) హయత్ నగర్ లోని మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగా పాఠశాలకు వెళ్లిన బాలుడు పాఠశాల ప్రధాన గేటు వద్ద ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలోకొంతమంది తోటి విద్యార్థులు గేటు పైకి ఎక్కి అటు ఇటు ఊపడంతో వెల్డింగ్ జాయింట్లు బలహీనంగా ఉండడంతో ఒక్కసారిగా పిల్లలతో సహా గేటు కూలి బాలుడిపై పడడంతో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆ బాలుడిని చికిత్స నిమిత్తం కృష్ణవేణి ఆసుపత్రికి ఆ తరువాత సూర్యోదయ ఆసుపత్రికి తరలించి అక్కడ కూడా మెరుగైన చికిత్స లభించకపోవడంతో వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా బాలుడు మృతి చెందాడని హయత్ నగర్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హుటా హుటిన ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లి పరిశీలించారు, విద్యాశాఖ అధికారుల అసమర్థత వల్లనే ప్రమాదం చోటు చేసుకుందని, ఈ ఘటనకు విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. బాలుడు మృతితో ముదిరాజ్ కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి.


## ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 11 ఎదురులేని పుణెరి పల్టన్

**-గుజరాత్ జెయింట్స్‌పై 49-30తో ఘన విజయం**



**ముషీరాబాద్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**
డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టన్ టాప్ లేపింది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో ఐదో విజయం ఖాతాలో వేసుకున్న పుణెరి పల్టన్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం మరింత పదిలం చేసుకుంది. సోమవారం జీఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన పీకెఎల్ 11 లీగ్ దశ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై 49-30తో పుణెరి పల్టన్ ఏకపక్ష విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లు విశ్రాంతి తీసుకున్నప్పటికీ సమిష్టిగా మెరిసిన పుణెరి పల్టన్ 19 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేయటం విశేషం. పుణెరి పల్టన్ ఆటగాళ్లలో ఆకాశ్ షిండె(11 పాయింట్లు) సూపర్ టెన్‌తో మెరువగా.. పంకజ్ మోహితె (8 పాయింట్లు), మోహిత్ గోయత్(5 పాయింట్లు), ఆమన్(5 పాయింట్లు), గౌరవ్ ఖత్రి(5 పాయింట్లు) అదరగొట్టారు. గుజరాత్ జెయింట్స్ తరఫున గుమన్ సింగ్(13 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో ఒంటరి పోరాటం చేశాడు. పుణెరి పల్టన్ ఏడు మ్యాచుల్లో ఐదో విజయం సాధించగా, గుజరాత్ జెయింట్స్ ఐదు మ్యాచుల్లో నాల్గో పరాజయం చవిచూసింది.

# మళ్ళి ప్రారంభమైన పనులు.! ఈసారైనా మెచ్చెనా జనులు





-ఘట్కేసర్ ఆర్ఓబికి మోక్షం కలుగుతుందా?
-16 ఏళ్ళు గడుస్తున్న పూర్తి కానీ రైల్వే వంతెన
-రైల్వే వంతెన నిర్మాణంపైనే ఘట్కేసర్ అభివృద్ధి
-మా హయంలో జరగాలన్న ధోరణిలో నాయకులు
-నాయకులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు
-నానా అవస్థలు పడుతున్న స్థానిక ప్రజలు, ప్రయాణికులు

**ఘాట్కేసర్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పట్టణ కేంద్రం లో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి) కోసం ప్రజలు వెయికన్నులతో ఎదురుచూస్తున్నారు. నిత్యం 10 వేల పై చిలుక ప్రజలు ఈ దారిలో ప్రయాణం సాగిస్తారు. అసలు ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నార్థకంగా మారుతోంది. 16 ఏళ్ళు గడుస్తున్న ఇంకా నిర్మాణంలోనే ఉన్న బ్రిడ్జి ప్రజల నుండి వ్యతిరేకత రాగానే అప్పుడప్పుడు పనులు జరిపి ఆపేస్తున్నారు. రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో ఈ బ్రిడ్జి నిర్మాణంపై తీవ్ర వ్యతిరేకత రావడం, జెఎసి తరపున నిర్వహించిన ర్యాలీ వల్ల పనులు ఎప్పటిలాగే తిరిగి ప్రారంభం అయ్యాయి. ఈసారైనా పనులకు ఆటంకం కలగకుండా జరుగుతాయా లేదో అని ప్రజల్లో ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ప్రభుత్వాలు మారినా మా సమస్య తీరడం లేదని ప్రజల్లో అసహనం మొదలైంది. అప్పట్లో కొందరు నాయకులు ఈ వంతెన కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. కానీ ఇప్పుడు ఎవరు పట్టించుకోవడం లేదు. ప్రతీ ఎలక్షన్స్ లో నాయకులు చెప్పే మేనిఫెస్టోలో సంవత్సరంలో ఈ బ్రిడ్జి అందుబాటులో ఉంటుందని హామీ ఇవ్వడం ప్రజలు నమ్మి వోట్ వేయడం మోసపోవడం జరుగుతూనే ఉంది. డిస్ట్రిక్ట్ బస్సులు ఘట్కేసర్ రాక సంవత్సరాలు గడుస్తున్నాయి. వరంగల్ వైపు వెళ్ళే వారు బైపాస్ రోడ్డు దగ్గరికి వెళ్లి ఎక్కల్సివస్తుంది. మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ హయంలో పూర్తి కావొద్దని పెద్దలు పావులు కదుపుతున్నారని, వంతెన నిర్మాణం జరగకుండా రాజకీయం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. బ్రిడ్జి నిర్మాణం జరిగితే బాలాజీ నగర్, ఈడబ్ల్యూఎస్ కాలనీ వాసులతో పాటు కొండాపూర్, భోగారం, కీసర వెళ్లే ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పుతాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కళ్ళు తెరిచి ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేవిధాంగా చూడాలని ప్రజలు భావిస్తున్నారు.16 సం.లుగా నిర్మాణానికి నోచుకోని ఆర్వోబి : జేఏసీ కన్వినర్ మారం లక్ష్మారెడ్డి బ్రిడ్జి నిర్మాణ సమస్య ముందుకు వెళ్లకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల ఆవేదనను పట్టించుకోని ప్రభుత్వాలు ఎందుకు, ప్రభుత్వాలు మారుతున్న ప్రజల అవసరాలు తీర్చడంలో నాయకులు విఫలమవుతూనే ఉన్నారు. తాము ఏర్పాటు చేసిన ర్యాలీలో ప్రజలతో కొంతమంది నాయకులు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ మేము కార్యచరణ మొదలు పెట్టగానే బ్రిడ్జి పనులు చేపడుతున్నారు. ప్రజలను ఎన్ని రోజులు బ్రమలో పెట్టి మోసం చేస్తారు వాళ్లు తిరగబడి కన్నెర్ర చేస్తే మీరు ఎక్కడ పోతారు. ప్రతి ఒక్కరికి తెలుసు ఇప్పటికైనా అహం వీడి ప్రభుత్వం ద్వారా తక్షణం కాంట్రాక్టర్ కు డబ్బులు విడుదల చేయించి చేయించి పనులు పూర్తి అయ్యేవిధంగా విధంగా చేసి అలాగే బ్రిడ్జి నిర్మాణంలో స్థలాలు, ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైల్వే వంతెన నిర్మాణ కార్యాచరణ జేఏసీ కన్వినర్ మారం లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రవేట్ పాఠశాలకు దీటుగా ముస్తాబ్ అవుతున్న ప్రభుత్వ పాఠశాల

-సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న ప్రాథమిక పాఠశాల
-ఖర్చుకు వెనకాడకుండా మరమత్తులు చేయిస్తున్న దాత
-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 04



ప్రవేట్ పాఠశాలకు దీటుగా ముస్తాబ్ అవుతున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నిర్మాణం పనులు మధ్యలో ఆగిపోయి విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సన్నిహితుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,తన సొంత నిధులనుండి పాఠశాల మరమ్మత్తు పనులను ప్రారంభించారు,ఖర్చుకు ఎక్కడ వెనకడకుండా ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను సుందరంగా మరమ్మత్తులు చేయిస్తున్నారు,గత నెల రోజులుగా నవీన్ గుప్త పర్యవేక్షణలో జరుగుతున్న పాఠశాల నిర్మాణం పనులు ముగింపు దశకు వచ్చాయి అని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు,సోమవారం పాఠశాల పనులను పరిశీలించడానికి వచ్చిన పులిమామిడి నవీన్ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ,,,మరి కొన్ని రోజులలో పాఠశాల పనులు పూర్తవుతాయని,పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని ఉద్దేశంతో పాఠశాల గోడల పైన సరస్వతి దేవి, సర్దార్ వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్,బొమ్మలతోపాటు ప్రకృతి అందాలను విద్యార్థులకు ఉపయోగపడే బొమ్మలను పెయింట్ చేయించామని వారు అన్నారు,దానితోపాటు టాయిలెట్ మరమ్మత్తులు,తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ ప్లంబర్ పనులు చేయిస్తున్నామని,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని,త్వరలోనే అన్ని సౌకర్యాలతో పాఠశాల పనులు పూర్తి చేస్తామని వారు అన్నారు,పాఠశాలలో జరుగుతున్న పనులను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు,నవీన్ గుప్తా కు కృతజ్ఞతలు తెలిపారు,వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, పిఎన్జి యువసేన సభ్యులు ఉన్నారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి





(ప్రజా జ్యోతి నవంబర్04/తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలో పేద ప్రజలకు ఆపదవస్తే ఆదుకోవడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ.ఇప్పటివరకు అనేక కార్యక్రమాలు చేపట్టిన మా ట్రస్టు ఇకపై తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను దత్తత తీసుకొని వాళ్ల చదువు చదివించే బాధ్యతను తీసుకుంటుందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు లేని ఆడపిల్లల పెళ్లి చేసే బాధ్యతను ట్రస్టు తీసుకుంటున్నాను అన్నారు. దానికి తోడు ఆడపిల్ల వివాహానికి తులం బంగారం పెట్టే బాధ్యతను ట్రస్టు తీసుకుంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్ రెడ్డి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి రజనీ సాయి చంద్ రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి ఎద్మ సత్యం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి విజితా రెడ్డి మాజీ జెడ్పిటిసి వెల్దండ అనురాధ పత్య నాయక్ మాజీ జెడ్పిటిసి ఆమనగల్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పై అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ప్రత్యేక అధికారి జగదీశ్ ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటింటి కుటుంబ సర్వే పై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సర్వే ముఖ్య ఉద్దేశం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెరలు, వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఎంపీఓ ఆంజనీ దేవి తదితరులు ఉన్నారు.